ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలో అరాచక పాలన

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

మాట్లాడుతున్న నోముల భగత్

హాలియా, జనవరి 21 : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చాక అప్రటీత ఎమర్జన్సీ కొనసాగిస్తున్నారని, ప్రజాపాలన పేరుతో అరాచక పాలన సాగుతోందని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. సోమవారం హాలియాలో మీడియాతో ఆయన మాట్లాడారు. సోమవారం అర్ధరాత్రి నల్లగొండ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగించిన మున్సిపాలిటీ అధికారులను ప్రశ్నించడానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అనుచరుడు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తన వర్గంతో దాడి చేయడాన్ని, హత్యాయత్నానికి పాల్పడడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల గూం డాయిజం ఎక్కువైందని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు నిత్యకృత్యమయ్యాయన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని గుండాయిజం, రౌడీయిజం చేస్తున్నారని పేర్కొన్నారు. వారి దాడులు, దౌర్జన్యాలకు బీఆర్ఎస్ నాయకులు భయపడరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసేదాక ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి తలొగ్గి పోలీసులు అక్రమ కేసులు బనాయించి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సరికాదని, అధికారం ఎవరి సొత్తు కాదనేది గుర్తుంచుకోవాలని సూచించారు. పోలీసులు అరెస్ట్ చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), జనవరి 21 : నియోజకవర్గానికి చెందిన 107 మంది బాధితులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 40.13 లక్షల విలువైన చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయాల్లో సీఎం సహాయనిధి ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలూసంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ ఎంపీపీలు జానియాదవ్, భవాని, హరికృష్ణ, బాబురాం, సుభాశ్‌నాయక్ పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని 5వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్, ప్రత్యేకాధికారి లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల జాబితా పారదర్శకంగా చేపట్టాలి : ఏసీ

పెద్దవూర : మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

పెద్దవూర/నందికొండ, జనవరి 21 : లబ్ధిదారుల జాబితా పారదర్శకంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం పెద్దవూర ఎంపీడీఓ కార్యాలయంలో, నందికొండ మున్సిపల్ కార్యాలయంలో గ్రామ, వార్డు సభలపై నిర్వహించిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందేలా చూడాలని కోరారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, తాసీల్దార్ సరోజాపావని, ఎంపీడీఓ సుధీర్‌కుమార్, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, నందికొండలో కౌన్సిలర్లు రమేశ్‌జీ, మంగ్తానాయక్, స్థానికులు పాల్గొన్నారు

ఆశ కార్యకర్తలకు రూ.18 వేల వేతనం అమలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి

పాదయాత్రను ప్రారంభిస్తున్న తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ రూరల్, జనవరి 21: ఫిభ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాలలో ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలుగా నిర్ణయించాలని పీఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పది కిలోమీటర్ల పాదయాత్రను ఆయన నల్లగొండలో ప్రారంభించి మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే ఆశ కార్యకర్తలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, వేతానాలు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఆశాలకు కనీస వేతనం అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాలు తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, దండంపల్లి సత్తయ్య, మల్లు గౌతమ్ రెడ్డి, బయన్న, వెంకటయ్య, యాదయ్య, పెంజెర్ల సైదులు, నరసింహ, పోలే సత్యనారాయణ పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి : సీఆర్‌పీ కరుణ

రాయిని పాలెంలో ఓఎస్‌సీ సర్వే చేస్తున్న సీఆర్‌పీ కరుణ

రామగిరి, జనవరి 21: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని గుడిపల్లి మండల సీఆర్‌పీ బి.కరుణ సూచించారు. విద్యాశాఖ – సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడిబయటి పిల్లల సర్వే(ఓఎస్‌సీ)ని మంగళవారం గుడిపల్లి జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ పాఠశాల పరిధిలోని రాయినిపాలెంలో ఇటుక బట్టీలతో పాటు పలు ప్రాంతాల్లో ఎంపీపీఎస్ హెచ్ఎం పొగుడు రాంబాబుతో కలిసి ఆమె సర్వే చేశారు. వారం రోజులుగా పలు గ్రామాల్లో బడి బయటి పిల్లల సర్వే చేపడుతున్నట్లు ఎంఈవో సముద్రాల శ్రీనయ్య తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

వధువు కావలెను
ఆర్య వైశ్య అబ్బాయి 36 M.Ed. పార్ట్ టైమ్ లెక్చరర్, వ్యవసాయం, 22 వేలు, ఆస్తి 70 లక్షలు, నల్లగొండ, వీరయ్య 9121325068, కోమట్ల అమ్మాయి కావలెను 1వ, M9HB, మునుగోడు రోడ్డు కు వ్రాయండి.
NLG-340012

పాస్‌పోర్టు పోయినది
సయ్యద్ మీర్ అలీమ్ ఆలమ్, తండ్రి: అమ్జాద్ అలీ, R/o. H.No.5-12-68/1, రహమత్ నగర్ స్ట్రీట్, నల్లగొండ పట్టణం & జిల్లాకి చెందిన నేను నాయొక్క పాస్‌పోర్ట్ నెంబర్ A3961618, రహమత్‌నగర్ నుండి YSR Statue దేవరకొండ రోడ్‌కు బైక్‌పై వెళ్తున్న సమయంలో నా యొక్క పాస్‌పోర్టు పడిపోయింది. కావున ఎవరికైన దొరికినచో ఈ నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరు. ఫోన్ నెంబర్ 9440033618.

PLOT FOR SALE
★యాదాద్రి టెంపుల్‌కి సమీపంలో మోత్కూర్ రోడ్, చీమల కొండూరులో రూ. 3,999/-లకే గజం భూమి అమ్మబడును. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. Ph: 7989747927.
NT-327005

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన తనిఖీలో క్షుణ్ణంగా విచారించు జోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొలుకట్ల : 9182777638

నిరసనలు..నిలదీతలు

- అర్హుల జాబితాపై గ్రామ సభల్లో గందరగోళం
- తమ పేర్లు లేవంటూ అధికారులను ప్రశ్నించిన ప్రజలు

కొండమల్లేపల్లి : కేశ్యతండాలో అధికారులకు నిలదిస్తున్న దస్రూనాయక్

నార్కట్‌పల్లి, జనవరి 21: రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన గ్రామ సభల్లో గందరగోళం నెలకొంది. అర్హుల జాబితాలో అనర్హులున్నారని ప్రజలు అధికారులను నిలదీశారు. నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు, ఎల్లారెడ్డిగూడెం, ఏపీ లింగోటం, చిన్నతుమ్మలగూడెం, పల్లెపహాడ్, చిప్పలపల్లి, అక్కెనపల్లి, చౌడంపల్లి గ్రామాల్లో మంగళవారం రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించారు. ఎల్లారెడ్డిగూడెంలో అధికారులు అర్హుల జాబితా చదువగానే ప్రజలు ఒక్కసారిగా లేచి అధికారులను నిలదీశారు. అర్హులను కాకుండా తమ ఇష్టమొచ్చినట్లు ఎంపిక చేస్తున్నారని, తమకు రేషన్ కార్డులు, ఇండ్లు లేక పోయినా జాబితాలో పేర్లు చేర్చలేదని మండల ప్రత్యేకాధికారి సుచరిత, తాసీల్దార్ వెంకటేశ్వర్లును ప్రజలు ప్రశ్నించారు. చెర్వుగట్టు గ్రామంలో ఇండ్లు లేని వారు ఎక్కువగా ఉన్నారని కేవలం ఇద్దరు ముగ్గురికి మాత్రమే ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని, తమ పేర్లు కూడా చేర్చాలని గ్రామస్తులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అయితే అధికారులు మాత్రం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి 20 నిమిషాల్లోనే సభను ముగించుకొని వెళ్లిపోయారు.

గత దరఖాస్తులేమయ్యాయి..?

త్రిపురారం : మండలంలోని 8 గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో పలు అంశాలపై ప్రజలు అధికారులను నిలదీశారు. ఇప్పటికే రెండు సార్లు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నామని, ఇప్పుడు మళ్లీ చేసుకోమంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రిపురారంలో కేవలం ఐదుగురినే ఆత్మీయ భరోసా జాబితాలో చేర్చడంపై మహిళలు పెద్ద ఎత్తున గొడవ చేశారు. తమ ఇంటి వద్దకు వచ్చి ఫొటోలు తీసుకెళ్లారని, ఇప్పుడేమో కొందరి పేర్లు మాత్రమే చెబుతున్నారంటూ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల కోసం సర్వే చేస్తున్నదే కాని అర్హులకు మాత్రం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చూడాలని అధికారులను కోరారు. సభల్లో ఎంపీడీఓ కునిరెడ్డి విజయకుమారి, అధికారులు పాల్గొన్నారు.

మళ్లీ ఎందుకు సారూ దరఖాస్తులు

మర్రిగూడ : ప్రజాపాలనలో తాము పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నాం.. వాటికే ఇప్పటి వరకు దిక్కుతేదు. మళ్లీ దరకాస్తు తీసుకొని ఏం చేస్తరు సారూ అంటూ ప్రజలు అధికారులను నిలదీశారు. మంగళవారం మండలంలోని యరగండ్లపల్లి, మర్రిగూడ, రాంరెడ్డిపల్లి, శివన్నగూడెం, లెంకలపల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో పథకాలకు అర్హులైన వారి జాబితాను అధికారులు చదివి వినిపించగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండంతస్తుల భవనం, హైదరాబాద్‌లో ఇండ్లు ఉన్నవారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, గుడిసెలున్న వారికి, కిరాయి ఇండ్లల్లో ఉంటున్న వారికి మాత్రం ఇయ్యలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాంరెడ్డిపల్లి గ్రామసభలో శివన్నగూడెం ప్రాజెక్టు మంపు గ్రామమైన చర్లగూడెం భూనిర్వాసితులు తమకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని అధికారులకు వినతిపత్రం అందించారు. శివన్నగూడెం గ్రామసభలో ఆర్డీఓ శ్రీదేవి, ఎంపీడీఓ జీసీ. మునయ్య, డీటీ తారకరామన్, అధికారులు పాల్గొన్నారు.

అధికారులను నిలదీసిన గ్రామస్తులు

మునుగోడు : మునుగోడు మండలంలోని ఏడు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గ్రామసభల్లో పలు అంశాలపై ప్రజలు అధికారులను నిలదీశారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామ సభలో ఎంపీడీఓ శాంతకుమారి వివిధ పథకాలకు సంబంధించి అర్హుల జాబితాను చదివి వినిపించారు. తమకు అర్హత ఉన్నా లిస్టులో పేరు రాలేదంటూ స్థానికులు ఆందోళనకు దిగారు. అధికారులు ప్రకటించిన జాబితాలో అనర్హుల పేర్లు ఉన్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీఓతో పాటు అధికారులను చుట్టుముట్టి ప్రశ్నించారు. దాంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. డీపీఓ వెంకయ్య, చండూరు ఆర్డీఓ శ్రీదేవి సభలను పర్యవేక్షించారు.

అర్హులైన వారికి పథకాలు అందించాలి

కొండమల్లేపల్లి : ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు తీసుకొని, వారికి కాకుండా అనర్హులను జాబితాలో చేర్చిందని, అర్హులైన అందరికీ పథకాలు అందించాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండంలోని కేశ్యాతండా గ్రామసభలో అధికారులు అర్హుల జాబితా చదివి వినిపించగా దస్రూతో పాటు పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ పథకాలు వర్తింపజేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం 20 శాతం మందికి మాత్రమే కొత్త రేషన్ కార్డులు ఇస్తూ చేతులు దులుపుకుంటుదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నారని పేర్కొన్నారు. అర్హులకు ఇస్తామని ఇప్పుడు కోతలు విధించడం సరికాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరుతున్నదని అన్నారు. కార్యక్రమంలో రమావత్ రాజు నాయక్, రమేశ్‌నాయక్, ఎంపీడీఓ బాలరాజరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, ఏఈఓ పాల్గొన్నారు.

గ్రామ సభల్లో గందగోళం

పెద్దఅడిశర్లపల్లి : ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలు గందగోళంగా మారాయి. మండలంలోని అంగడిపేట,అక్కంపల్లి ,తిరుమలగిరి పోల్కంపల్లి, రోళ్లకల్, మేడారం మాదాపురం గ్రామాలలో నిర్వహించారు. గ్రామసభల్లో రేషన్‌కార్డులు, అత్మీయ భరోసా పథకాలకు అర్హుల జాబితాను అధికారులు చదివి వినిపించడంతో గ్రామస్తులు అవాక్కయ్యారు. ప్రజాపాలనలో తాము దరఖాస్తు చేసుకున్నా తమ పేర్లు రాలేదని, కొందరి పేర్లు మాత్రమే ఉన్నాయని అధికారుల నిలదీశారు. రాని వారు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించగా ఇంకా ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలంటూ ప్రశ్నించారు.

లబ్ధిదారుల జాబితాపై గొడవ

చిట్యాల : ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం మంగళవారం నుంచి ప్రారంభమైన గ్రామ సభల మొదటి రోజే లబ్ధిదారుల జాబితా విషయమై గందరగోళం నెలకొంది. అర్హులను కాకుండా అనర్హులను ఎంపిక చేశారని ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని ఎలికట్టెలో సభలో జాబితా చదివి వినిపించగానే ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగం ఉన్న వారిని సైతం రేషన్ కార్డుల జాబితాలో చేర్చడం నిలదీశారు. దాంతో సభ అర్ధాంతరంగా ముగిసింది. ఏపూరులో కూడ ఇదే పరిస్థితి నెలకొనగా లబ్ధిదారుల ఎంపికను మళ్లీ చేయాలని తీర్మానించిన గ్రామస్తులు అధికారులు వినతి పత్రం అందించారు.

నల్లగొండ రూరల్ : అర్హత లేని వారి పేర్లు లిస్టులో వచ్చి అన్ని అర్హతలు ఉన్న తమ పేర్లు రాక పోవడంపై మండలంలోని కంచనపల్లి గ్రామస్తులు అధికారులను నిలదీశారు. నల్లగొండ మండలంలోని అన్నెపర్తి, కంచనపల్లి, కుదావన్‌పూర్, దోనకల్, ముశంపల్లి, చందనపల్లి గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. పథకాల అర్హుల జాబితాపై అన్ని గ్రామాల్లో గందరగోళం నెలకొంది. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, ఎంపీఓ ఎండీ.ముజీబొద్దీన్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నల్లగొండ సిటీ : రేషన్ కార్డుల జాబితాలో అనర్హులను చేర్చారని సర్వే అధికారులపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కనగల్ మండలంలోని జీ.యడవల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ప్రజలు అర్హుల జాబితాపై అధికారులను నిలదీశారు. దాంతో అధికారులు చేసేది లేక పది నిమిషాల్లోనే గ్రామసభను ముగించారు.

మోదినిగూడెంలో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి గంటపాటు నిరసన

నకిరేకల్, జనవరి 21 : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల అర్హుల ఎంపిక కోసం నకిరేకల్ మండలం మోదినిగూడెంలో నిర్వహించిన గ్రామసభను గ్రామస్తులు బహిష్కరించారు. ఉదయం 9:30 నుంచి 10.30 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయానికి గేటు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఉదయం 9 గంటలకే చేరుకున్న అధికారులు చేసేదేమీలేక గ్రామపంచాయతీ ఆవరణలోనే కూర్చున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ ఏర్పడిన మోదినిగూడెం గ్రామానికి రోడ్లు సరిగా లేవని, డ్రైనేజీలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామ పంచాయతీలో మౌలిక వసతులు ఏర్పాటుకు సరైన హామీ ఇచ్చేంత వరకూ గ్రామసభ నిర్వహించబోమని తేల్చి చెప్పారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ లచ్చిరెడ్డి గ్రామస్తులతో మాట్లాడారు. వీలైనంత త్వరలో గ్రామ పంచాయతీలో మౌలిక వసతులు కల్పించే విధంగా అధికారులతో మాట్లాడతామని హామీనివ్వడంతో నిరసన విరమించారు.

మొల్కచర్లలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

మొల్కచర్లలో గందరగోళం

అడవిదేవులపల్లి : మండలంలోని మొల్కచర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో గందరగోళం నెలకొంది. అధికారులు ప్రభుత్వ పథకాల అర్హుల జాబితాను చదివి వినిపించగా అందులో అర్హులకంటే అనర్హులే అధికంగా ఉన్నారని గ్రామస్తులు నిలదీశారు. ఎంపీడీఓ ఎండీ.మోసిన్‌బిన్‌అహ్మద్ వారిని సముదాయించేందుకు యత్నించినా ప్రజలు శాంతించలేదు. అనర్హులకు ఇచ్చి అర్హులకు ఇవ్వక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబితాను సరిచేసే వరకు సభ నిర్వహించవద్దని డిమాండ్ చేశారు. దాంతో అధికారులు సభను వాయిదా వేశారు. ఈ విషయమై ఎంపీడీఓను వివరణ కోరగా మొల్కచర్ల గ్రామసభలో జరిగిన పరిణామాలపై ఉన్నతాధికారులకు వివరించామని, మరోసారి గ్రామసభ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ శేఖర్, అధికారులు పాల్గొన్నారు.

పీఏపల్లి : తమ పేరు జాబితాలో లేదని అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

మర్రిగూడలో అధికారులతో వాగ్వాదం చేస్తున్న ప్రజలు

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు గ్రామసభలో జాబితాలో పేర్లపై అధికారుల నిలదీత


చిట్యాల : ఏపూరులో అధికారులతో వాగ్వాదం చేస్తున్న ప్రజలు

త్రిపురారం : జాబితాలో తమ పేరు లేదని అధికారులను ప్రశ్నిస్తున్న మహిళ

మునుగోడు : గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న మహిళ

ఉప్పలంచ మాజీ సర్పంచ్‌పై హత్యాయత్నం

- మారణాయుధాలతో దాడి చేసిన దుండగులు

శాలిగౌరారం, జనవరి 21 : మండలంలోని ఉప్పలంచ గ్రామ మాజీ సర్పంచ్ మల్లయ్యపై మంగళవారం దుండగులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. శాలిగౌరారం ఎస్ఐ సైదులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పలంచ గ్రామ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య(55) మూసీ ఏటికి ఆనుకొని ఉన్న తన పొలానికి బైక్‌పై బయల్దేరాడు. మార్గమధ్యంలో కాపుకాసి ముగ్గురు వ్యక్తులు మల్లయ్యపై మారణాయుధాలతో విచక్షణా రహితంగా దాడి చేశారు. దాంతో కళ్లు, చెవి, తల భాగంలో బలమైన గాయాలు కావడంతో ఆయన కుప్పకూలిపోయాడు. అంతలోనే అటువైపు గ్రామస్తుడు రావడంతో దుండగులు పరారయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న మల్లయ్యను చికిత్స నిమిత్తం ట్రాక్టర్‌పై తరలిస్తుండగా రామాంజపురం గ్రామానికి చేరుకునే సరికి 108 వాహనం రావడంతో అందులో నార్కట్‌పల్లిలోని కామినేని దవాఖానాకు తరలించారు. మల్లయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఎస్ఐ సైదులు ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు.

పాతకక్షలతోనే..

ఉప్పలంచ గ్రామ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్యకు అదే గ్రామానికి చెందిన పలు కుటుంబాల మధ్యన గ్రామంలోని పాపమ్మ దేవాలయానికి సంబంధించి పంచాయతీ నడిచింది. అదే విషయాన్ని మనసులో పెట్టుకున్న రుద్రారం మల్లయ్య, రుద్రారం యాదయ్య, రుద్రారం చిన్న యాదగిరి దాడి చేసినట్లు బాధితుని భార్య చంద్రాని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

మదర్సాపై అధికారుల విచారణ

చిట్యాల, జనవరి 21 : మండలంలోని నేరడ గ్రామంలో నిర్వహిస్తున్న మదర్సాపై మండల అధికారులు మంగళవారం విచారణ జరిపారు. మదర్సాలోకి స్థానికేతరులు వస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తూ గ్రామానికి చెందిన కొందరు ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆమె ఆదేశానుసారం తాసీల్దార్ కృష్ణ, సీఐ నాగరాజు, ఎస్ఐ ధర్మ గ్రామానికి వెళ్లి విచారణ జరిపారు. మదర్సా నిర్వాహణకు సంబంధించి అనుమతి పత్రాలు అందుబాటులో లేవని, అందులో బీహార్, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన 21 మంది బాలురు ఉన్నట్లు గుర్తించారు. వారి వద్ద విద్యార్థుల ఆధార్ కార్డులు లేక పోవడంతో ఆధారాలు తీసుకొని రమ్మని నిర్వాహకులను ఆదేశించారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రవీంద్రకుమార్ పరామర్శ

దేవరకొండరూరల్, జనవరి 21 : మండలంలోని శేరిపల్లి గ్రామానికి చెందిన ముదిగొండ శ్రీశైలం, పెద్దతండాకు చెందిన రమావత్ హర్ష్య మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గ్రామాలకు వెళ్లి బీఆర్ఎస్ కార్యకర్తల మృత దేహాలను సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీలు ఆర్.నర్సింహానాయక్, కిష్టు, మాడెం రాములు, విక్కి, గణేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

26లోగా రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోవాలి :ఏడీఏ దేవ్‌సింగ్

మిర్యాలగూడ రూరల్,జనవరి 21 : కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు, గతంలో రైతు బంధుకోసం దరఖాస్తు చేసుకొని వారు రైతు భరోసా కోసం ఈ నెల 26 లోగా దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణాధికారి దేవ్‌సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పుస్తకం జిరాక్స్ కాపీలను జతపర్చి ఏఓ కార్యాలయంలో లేదా ఏఈఓలకు అందించాలని సూచించారు. రైతుభరోసా అకౌంట్ మార్చుకునే వారు కొత్త అకౌంట్ బుక్ జిరాక్స్‌తో ఈ నెల 24లోపు ఏఓ కార్యాలయంలో అందించాలని కోరారు.

వ్యవసాయ మోటరు వైర్లు చోరీ చేస్తున్న వ్యక్తి అరెస్టు

నార్కట్‌పల్లి, జనవరి 21: వ్యవసాయ బావుల వద్ద ఉన్న విద్యుత్ మోటరు వైర్లను చోరీ చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్ఐలు ఆంజనేయులు, నర్సిరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మ